RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 07 పేజీలు - 05 వెల - 04/- ఆదివారం 29 సెప్టెంబర్ 2024

# స్టీల్ ప్లాంట్ లో కార్మికుల తొలగింపు

## 30న పాదయాత్రకు పిలుపు




విశాఖ ఆంధ్ర ప్రగతిసెప్టెంబర్ 28:
నాలుగు వేల మంది కాంట్రాక్టు కార్మికుల గేట్‌పాస్‌లను వెనక్కి తీసుకోవాలంటూ హెచ్ఒడిలకు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇది తొలగింపు చర్యేనంటూ ఒక్కసారిగా పిడుగుపడిన మాదిరిగా ఉక్కు ఫ్యాక్టరీ కాంట్రాక్టు కార్మికులు నిర్ఘాంతపోయారు. కేంద్రం ఆదేశాల ప్రకారం ఒక క్రమ పద్ధతిలో కార్మికుల తగ్గింపు ప్రక్రియను స్టీల్‌ప్లాంట్ వేగవంతం చేసింది. ఓ పక్క టీడీపీ కూటమి నేతలు, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ మొదలుకొని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ శ్రీభరత్ ప్రైవేటీకరణ జరగదని చెబుతున్న దానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వ చర్యలున్నాయి.జనరల్ షిఫ్టుల్లో ఉండే ఇంజనీరింగ్ ఇన్‌ఛార్జులు అందరితోనూ యాజమాన్యం సమావేశం నిర్వహించింది. 30శాతం కాంట్రాక్టు కార్మికులను తక్షణం విధుల నుంచి వెనక్కి పంపాలని ఆదేశించింది. వారి గేట్‌పాస్‌లను వెనక్కి తీసుకోవాలని ప్లాంట్‌లోని వివిధ విభాగాల్లోని కాంట్రాక్టర్లకు, సూపర్‌వైజర్లకు హుకుం జారీ చేసింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం తక్షణమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ఈ నేపథ్యంలో కాంట్రాక్టు కార్మికులంతా తమ గేట్ పాస్‌లను ఇవ్వకూడదని నిర్ణయించినట్లు స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు వర్కర్స్ (సిఐటియు) నాయకులు శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఓవైపు బ్లాస్ట్ ఫర్నేస్‌లు మూడింటిలో రెండింటిని మూసేసి ఉత్పత్తిని రోజుకు నాలుగు వేల టన్నులకు యాజమాన్యం దిగజార్చింది. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని నాగర్‌నార్ ప్లాంట్‌కు 500మందిని పంపించే ఏర్పాట్లను వేగవంతం చేసింది. తాజాగా కాంట్రాక్టు కార్మికులపై పడింది.

# రాష్ట్రానికి మళ్ళీ పెట్టుబడులు

## లులూ సంస్థ మళ్లీ ఏపీకి : ఏపీ సీఎం చంద్రబాబు

- అమరావతి విచ్చేసిన లులూ అధినేత యూసుఫ్ అలీ
- సీఎం చంద్రబాబుతో సమావేశం

పలు ప్రతిపాదనలపై చర్చ

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 28:
లులూ సంస్థ మళ్లీ ఏపీకి వస్తోందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. లులూ గ్రూప్ చైర్మన్, ఎండీ యూసుఫ్ అలీకి, సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అష్రఫ్ అలీకి సాదర స్వాగతం పలుకుతున్నానని తెలిపారు. ఇవాళ లులూ అధినేత యూసుఫ్ అలీ తన బృందంతో అమరావతిలో సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సమావేశం ఎంతో సంతృప్తికరంగా సాగిందని చంద్రబాబు వెల్లడించారు. వైజాగ్ లో ఓ భారీ షాపింగ్ మాల్, మల్టీప్లెక్స్... విజయవాడ, తిరుపతిలో హైపర్ మార్కెట్, మల్టీప్లెక్స్ థియేటర్లు నిర్మించడంపై చర్చించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పడంపైనా ఈ సమావేశంలో ప్రస్తావన వచ్చిందని చంద్రబాబు వివరించారు. లులూ సంస్థకు ఏపీ ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. మిత్రుడు యూసుఫ్



అలీ భవిష్యత్ లో స్థాపించబోయే ప్రాజెక్టులు అన్నీ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్టు చంద్రబాబు సోషల్ మీడియాలో వెల్లడించారు.

# అప్పుడు లేని డిక్లరేషన్ గొడవ ఇప్పుడెందుకు



- మాజీ డిప్యూటి సిఎం నారాయణస్వామి ప్రశ్న
- తన కుటుంబం బాప్టిజం తీసుకుందని పవన్ గతంలో చెప్పారన్న నారాయణ స్వామి
- ఐదేళ్లు సీఎం హోదాలో శ్రీవారికి జగన్ పట్టువస్త్రాలు సమర్పించారన్న వైసీపీ నేత
- అప్పుడు ఎలాంటి డిక్లరేషన్ అడగలేదని గుర్తుచేసిన మాజీ డిప్యూటీ సీఎం

2లో

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తాం.!

-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్



# దూకుడు పెంచిన సిట్

## కల్తీ నెయ్యిపై విచారణ

### తిరుపతి చేరుకున్న సిట్ బృందం

తిరుపతి, ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 28:
తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ విచారణ కోసం ఏర్పడిన ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ తిరుపతికి చేరుకుంది. సిట్ అధిపతి, ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి రేణిగుంట విమానాశ్రయం నుంచి నేరుగా తిరుమల వెళ్లనున్నారు. ఇప్పటికే విశాఖ డీఐజీ గోపినాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజు తిరుపతికి చేరుకున్నారు. వందే భారత్ రైలులో ఇద్దరు డీఎస్పీలు సీతారామారావు, శివనారాయణ స్వామి, ఉమా మహేశ్వర్ (విజయవాడ),



సూర్యనారాయణలు సీఐ సత్యనారాయణ (అన్నమయ్య జిల్లా) తిరుపతికి చేరుకున్నారు. సిట్‌లో సభ్యుడు తిరుపతి అడ్మిన్ ఎఎస్పీ వెంకటరావు స్థానికంగా ఉంటూ విచారణకు సహకరించనున్నారు. ముందుగా పోలీసు గెస్టు హౌస్‌కు చేరుకున్న సిట్ బృందం.. ఆపై తిరుపతి పోలీస్ గెస్ట్ హౌస్ నుంచి తిరుమలకు బయలుదేరి వెళ్లారు. తిరుమలకు వెళ్లి టీటీడీ ఈవో, అడిషనల్ ఈవోలని సిట్ బృందం కలువనుంది. ఆపై తిరుమలలో శ్రీవారిని సిట్ బృందం సభ్యులు దర్శించుకోనున్నారు. ఆ తరువాత తిరుమల అన్నమయ్య భవన్ సిట్ సమావేశం కానుంది. కాగా... తిరుమల లడ్డూ వివాదాన్ని సీరియస్‌గా తీసుకున్న సర్కార్ నెయ్యి కల్తీపై విచారణకు సిట్‌ను నియమించిన విషయం తెలిసిందే. గుంటూరు రేంజ్ ఐజీగా ఉన్న సర్వ శ్రేష్ఠ త్రిపాఠిని సిట్ అధిపతిగా నియమించింది. సిట్ డీఐజీగా విశాఖ రేంజ్‌లో పనిచేసిన గోపీనాథ్ జెట్టిని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నియమించారు. సిట్ ఎస్పీగా కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజును నియమించారు. మరి కాసేపట్లో ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయనుంది.

# వేర్పాటువాదం.. రక్తపాతానికి చోటులేదు

## బిజెపి పాలన కోరుకుంటున్న కాశ్మీర్‌లో ప్రజలు మూడో విడత ప్రచారంలో ప్రధాని మోడీ

జమ్మూ, ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 28:
తొలి రెండు విడతల పోలింగ్ అనంతరం జమ్మూకశ్మీర్లో తొలిసారి పూర్తి మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమైందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ నేపథ్యంలో శనివారంనాడిక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఉగ్రవాదం, అవినీతి అంశాలకు సంబంధించి కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని



మిగతా 2లో

# చిన్న చేపను కాదు తిమింగలాన్ని పట్టుకోండి ..

- వెంకటరెడ్డి వెనుక వేల కోట్లు కొల్లగొట్టిన ఆ ఘనుడు ఎవరో అందరికీ తెలుసు.!
- గనుల శాఖ మాజీ ఎండీ వెంకటరెడ్డిని అరెస్ట్ చేసిన ఏసీబీ.
- వెంకటరెడ్డి వంటి తీగలే కాకుండా పెద్ద డొంకలు కదలాలన్న షర్మిల
- అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుతిన్నారంటూ ధ్వజం




# ఉజ్వల భవిష్యత్తు కోసం అందరూ కలిసి రావాలి

## సూచనలు, సలహాలు ఇవ్వండి

### అందరికి ఆహ్వానం పలికిన చంద్రబాబు

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 28:
స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారం చేసుకోవడంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కు ఉజ్వల భవిష్యత్తు కల్పించే దిశగా మీ వద్ద ఏమైనా ఆలోచనలు ఉన్నాయా ఉంటే స్వర్ణాంధ్రప్రదేశ్@2047 కోసం మీ సూచనలు మాకు పంపించండి అని కోరారు. సూచనలను ప్రజలు **swar-nandhra.ap.gov.in/Suggestions** వెబ్ పోర్టలకు పంపించాలని చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు. ప్రజలు అందించే సహకారానికి అభినందనగా ఈ-సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు.



స్వర్ణాంధ్రప్రదేశ్2047 దిశగా ప్రయాణం ప్రారంభించామని, 2047 నాటికి మెరుగైన వృద్ధిరేటు సాధనే లక్ష్యమని వెల్లడించారు. ప్రతి అభిప్రాయానికి విలువనిస్తామని, ప్రజల నుంచి వచ్చే ప్రతి సూచనను పరిగణనలోకి తీసుకుంటామని, తద్వారా సమష్టిగా స్వర్ణాంధ్రను నిర్మిస్తామని వివరించారు. 2047 నాటికి భారత్ జీఎస్డీపీ 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకునేలా రాష్ట్రం నుంచి తోడ్పాటు అందించడం, తలసరి ఆదాయం రూ.36 లక్షలకు పెంచడమే తమ ధ్యేయం అని చంద్రబాబు పేర్కొన్నారు.

# చంద్రబాబు కృషితోనే జేపీసీకి వక్ఫ్ సవరణ బిల్లు.!

**-అభ్యంతరాలు తెలిపేందుకు 15మందితో ప్రత్యేక కమిటీ.**

**-హైదరాబాదులో జరిగిన జేపీసీ సమావేశంలో ఏపీ కమిటీ సభ్యులు పలు సూచనలు.**

**-రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 28:
కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకున్న వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లు-2024 పై ముస్లిం సమాజం నుంచి వివిధ రూపాల్లో పలు ఆందోళనకరమైన అభిప్రాయాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో అభిప్రాయ సేకరణ నిమిత్తం బిల్లు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి (జేపీసి) వెళ్లేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేశారని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ,న్యాయ శాఖ మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా జాయింట్ పార్లమెంటరీ కమిటీ నిర్వహించే అభిప్రాయ సేకరణ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రజాస్వామ్య పద్ధతిలో అభ్యంతరాలను తెలిపేందుకు 15 మందితో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం స్పష్టం చేసిందని పేర్కొన్నారు.వక్ఫ్ సవరణ బిల్లుపై అభిప్రాయ సేకరణ నిమిత్తం జాయింట్ పార్లమెంటరీ కమిటీ రాష్ట్రాల పర్యటన చేపట్టింది. శనివారం హైదరాబాద్ తాజ్ కృష్ణలో జేపీసీ ఛైర్?పర్సన్ జగదాంబికా పాల్ ఆధ్వర్యంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశమైంది. జేపీసీ కమిటీ ముందు ఏపీ, తెలంగాణ,ఛత్తీస్?గఢ్ రాష్ట్రాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు వినిపించారు. జేపీసీ ఛైర్మన్ జగదాంబిక? పాల్ కు ఆయా రాష్ట్రాల తరపున వినతిపత్రాలు అందజేశారు. ఏపీ తరపున నియమించిన 15 మందితో కూడిన ప్రతినిధుల కమిటీ సభ్యులతో వక్ఫ్ సవరణ బిల్లు పై అభిప్రాయాలు వెల్లడించేందుకు జేపీసీ సమావేశానికి ముందుగా మంత్రి ఫరూక్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ జాయింట్ పార్లమెంటరీ కమిటీకి వక్ఫ్ సవరణ బిల్లు వెళ్లేలా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు యావత్ ముస్లిం సమాజం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. రాష్ట్రం తరపున అత్యంత పటిష్టంగా, సాంకేతికపరమైన, సున్నితమైన అంశాలపై వక్ఫ్ సవరణ బిల్లులో ముస్లింలకు మేలు చేకూర్చే అంశాలను సమర్థిస్తూనే, వివాదాస్పద మైనటువంటి బిల్లులోని పలు అంశాలపై అభ్యంతరాలను తెలియజేయడం జరిగిందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు పై అభిప్రాయ సేకరణ సమావేశంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐఏఎస్ ఉన్నతాధికారులు , మైనారిటీ సంక్షేమ శాఖ, వక్ఫ్ బోర్డు,న్యాయవాద సంఘం, ముతావల్లిల సంఘం, మైనార్టీ సంక్షేమం, హక్కుల కోసం పోరాడే స్వచ్ఛంద సేవా సంస్థలు, ముస్లిం ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తదితరులను భాగస్వామ్యం చేస్తూ కమిటీ సభ్యులను నియమించి జేపీసీలో పలు కీలక అంశాలను లేవనెత్తడం జరిగిందని మంత్రి తెలిపారు. మైనార్టీల సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఫరూక్ పేర్కొన్నారు.

జేపీసీ అభిప్రాయ సేకరణ సమావేశానికి హాజరైన ఏపీ తరపున 15మంది ప్రతినిధులు వీరే

1.సి. శ్రీధర్ ఐఏఎస్, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్
2.ఎల్. సుధాకర్ రావు, మైనార్టీ సంక్షేమ శాఖ డిప్యూటీ కమిషనర్
3.ఎల్. అబ్దుల్ ఖదీర్,వక్ఫ్ బోర్డు సీఈవో.
4.ఎస్.మహమ్మద్ అలీ,వక్ఫ్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ.
5.సయ్యద్ ఆదామ్ షఫీ, వక్ఫ్ బోర్డు అసిస్టెంట్ సెక్రటరీ.
6.మహమ్మద్ షఫీకుజ్జామన్, మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు హైకోర్టు ప్రముఖ న్యాయవాది.
7.డాక్టర్. మున్వార్ హుస్సేన్, మాజీ లా ఆఫీసర్,వక్ఫ్ బోర్డు మాజీ జేడీ.
8.ఎం.డి.సలీం పాషా, హైకోర్టు ప్రముఖ న్యాయవాది
9.ఎం.ఏ. కలీం బేగ్, గుంటూరు లాలాపేట్ పెద్ద మస్జీద్ ముతావలి.
10.ఎస్.మహమ్మద్ తాహిరుల్లా ఖాద్రి, కడప దర్గా హజరత్ సయ్యద్ షా అలీ మురాద్ ముతావల్లి.
11.ఎం. షాజహాన్ భాష, ఎమ్మెల్యే మదనపల్లె.
12.ఏం.ఏ.షరీఫ్ , మాజీ ఏపీ శాసనమండలి చైర్మన్.
13.ఎస్. మహమ్మద్ ఇక్బాల్, మాజీ ఐజీ, మాజీ ఎమ్మెల్సీ.
14.ఎం.ఏ. గఫూర్,మాజీ ఎమ్మెల్యే, ఎంఈఎస్ సి ఓ అధ్యక్షుడు.

# వేర్పాటువాదం..రక్తపాతానికి చోటులేదు

(మొదటి పేజి తరువాయి)
పీడీపీపై విమర్శలు గుప్పించారు. మొదటి రెండు విడతల పోలింగ్ సరళితో బీజేపీ తొలిసారి జమ్మూకశ్మీర్‌లో పూర్తి మెజారిటీ సాధించడం ఖాయమైంది. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. రెండు విడతల్లో ప్రజలు భారీగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో బీజేపీ గెలుపు తథ్యమైందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అభిమతంతో తొలిసారి జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పడనుందని, ఇక్కడ ఎన్నో ఆలయాలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని కాంగ్రెస్, ఎన్‌సీ, పీడీపీల 'మూడు కుటుంబాల' పాలనతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలు శాంతిని కోరుకుంటున్నారని ప్రధాని అన్నారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్ష తిరిగి చోటుచేసుకోరాదని, వేర్పాటువాదం, రక్తపాతానికి ఇంకెంత మాత్రం చోటులేదని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు శాంతిని కోరుకుంటున్నారు. తమ పిల్లలకు మంచి భవిష్యత్తును ఆశిస్తున్నాను. ఆ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు బీజేపీ పాలన రావాలని కోరుకుంటున్నారు' అని మోదీ అన్నారు.

# చిన్న చేపను కాదు తిమింగలాన్ని పట్టుకోండి

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 28:




గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న గనులశాఖ (ఏపీఎండీసీ) మాజీ ఎండీ వెంకటరెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గనుల దోపిడీకి సంబంధించి వెంకటరెడ్డి వంటి తీగలే కాకుండా, పెద్ద డొంకలు కూడా కదలాలని పేర్కొన్నారు. ఆ పెద్ద డొంక ఏ ప్యాలెస్ లో ఉన్నా విచారణ జరపాలని స్పష్టంచేశారు. రూ.2,566 కోట్ల దోపిడీకి పాల్పడిన ఘనుడు వెంకటరెడ్డి అయితే, తెరవెనుక ఉండి అన్నీ తానై వేల కోట్లు కొల్లగొట్టిన ఆ ఘనాపాఠి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని షర్మిల వివరించారు. "ఐదేళ్లుగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుతిన్నారు. అస్మదీయ కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారు... నిబంధనలను బేఖాతరు చేసి వారు అనుకున్న కంపెనీకి టెండర్లు కట్టబెట్టారు. ఎన్జీటీ నిబంధనలను సైతం తుంగలో తొక్కారు. రాష్ట్ర ఖజానాకు రావాల్సిన నిధులను సొంత ఖజానాకు తరలించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మైనింగ్ స్కాంపై ఏసీబీతో విచారణతో పాటు, సమగ్ర దర్యాప్తు జరిపించాలి. చిన్న చేపలను ఆడించి సొమ్ము చేసుకున్న పెద్ద తిమింగలాన్ని పట్టుకొనేలా దర్యాప్తు జరగాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. సహజ వనరులపై దోపిడీపై సీబీఐ విచారణ కోరండి" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తాం.!

**-ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ సేవలు 25 లక్షల రూపాయలకు పెంపు.?**

**-అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణాలు మంజూరు చేయడానికి కృషి చేస్తాను.**

**-దేశంలో 22 లక్షల మందికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గృహాలు మంజూరు.**

**-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్.**



ఆంధ్ర ప్రగతి ధర్మవరం, సెప్టెంబర్ 28:
దేశంలో 22 లక్షల మందికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గృహాలు మంజూరు చేసి సుమారు 98 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేపడుతున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ధర్మా వరం మున్సిపాలిటీ పరిధిలోని తుంపర్తి గ్రామం నందు మన ఇల్లు- మన గౌరవం అనే కార్యక్రమం పై లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఉందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశవ్యాప్తంగా సంవత్సరానికి 22 లక్షల మందికి గృహ నిర్మాణంలో మంజూరు చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఇందుకు సుమారు 98 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు ఇందులో 32 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధులు మిగిలినవి 40 శాతం రాష్ట్రం నిధులు ఖర్చు పెట్టాలని తెలిపారు, ఒకొక్కలబిదారుడికి సుమారు 1,80,000 ఇంటి నిర్మాణం కొరకు రూపాయలతో అందజేయడం జరిగింది, ప్రస్తుతం నిధులు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల వేల కోట్లు అప్పు ఉన్నదని తెలిపారు. సంక్షేమం ఒకవైపు అభివృద్ధి ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నాడని తెలిపారు, ప్రధాన సమస్యలు అధిగమించి పేదల జీవితాలు వెలుగు నింపడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం! ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!' అని ప్రజలతో అనిపించు కుంటోందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు తెలియజేసే కరపత్రాల పంపిణీ, స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేదిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతున్న ప్రభుత్యం అన్నారు. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. ధర్మవరం పట్టణంలో అన్న క్యాంటీన్ ఆసుపత్రి నందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇస్తున్నామని తెలిపారు. మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అన్నారు. గ్రామ సచివాల ఉద్యోగస్తులు ద్వారా నిష్పక్ష పతంగా వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేయుచున్నామని తెలిపారు. ఈ కాలనీకి త్వరలో చౌకు దుకాణ ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఈ కాలనీల ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడానికి సంబంధిత అధికారులను పర్యవేక్షణలో కార్యక్రమాలు శ్రీకారం చుట్టానని తెలిపారు, అంతకుమునుపు జి కళావతి భర్త జి మోహన్ వారి గృహ నిర్మాణాలకు మంత్రివర్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ, రామాంజనేయులు రాజారెడ్డి చిట్టిబాబు, హౌసింగ్ పీడీ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూటకో మాట మాట్లాడడం జగన్‌కు అలవాటే

**డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశ్యం లేక తిరుమల పర్యటన రద్దు**

**హోంమంత్రి అనిత ఘాటు విమర్శలు**




గుంటూరు, ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 28:
డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే జగన్ తిరుమల పర్యటనను ఆపేసుకున్నారని ఏపీ హోంమంత్రి అనిత ఆరోపించారు. శనివారం ఉదయం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పూటకో మాట జగన్‌కు బాగా అలవాటుగా మారిందని విమర్శించారు. జగన్ ఆఖరి నిమిషంలో తిరుమల పర్యటన ఆపేసుకున్నారని, నోటీసులు ఇచ్చారంటూ అబద్దాలు చెబుతున్నారని ఆరోపించారు. అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని దుమ్మెత్తిపోశారు. ఒక్క నాయకుడినైనా గృహనిర్బంధం చేశారా అని ప్రశ్నించారు. జగన్‌ను రావద్దని ఎవరూ నోటీసు ఇవ్వలేదే అని అన్నారు. తిరుమలకు వెళ్లడానికి జగన్‌కు ఇష్టం లేదనీ, డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే పర్యటన ఆపేసుకున్నారనీ అనిత అన్నారు. పూటకో మాట జగన్‌కు బాగా అలవాటుగా మారిందని అనిత విమర్శించారు. జగన్ ఆఖరి నిమిషంలో తిరుమల పర్యటన ఆపేసుకున్నారు. నోటీసులు ఇచ్చారంటూ అబద్దాలు చెబుతున్నారు. అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. ఒక్క నాయకుడినైనా గృహనిర్బంధం చేశారా ఆయన్ను రావద్దని ఎవరూ నోటీసు ఇవ్వలేదే? తిరుమల వెళ్లేందుకు జగన్‌కు ఇష్టం లేదు. డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే పర్యటన ఆపేసుకున్నారు. ప్రసాదం ఇస్తే పక్కన పెట్టేవాళ్లు రుచి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. లడ్డూ రుచిపై మాట్లాడిన జగన్.. ఏరోజైనా తిరుమల లడ్డూ తిన్నారా? ఆయనకు ప్రసాదం ఇస్తే టిష్యూ పేపర్‌లో చుట్టి పక్కన పెట్టేస్తారు. అక్షింతలు వేస్తే దులుపేసుకున్న సందర్భాలు ఎన్నో చూడలేదా? డిక్లరేషన్ ఇవ్వమంటే దళితుల అంశాన్ని ముడిపెడుతున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. మానవత్వంపై ఆయన మాట్లాడుతుంటే.. ఆ పదమే సిగ్గుపడుతుంది. శుక్రవారం జగన్ పర్యటన సందర్భంగా ఒక్కరినైనా బైండోవర్ చేశామా? సెక్షన్ 30 యాక్ట్ చేస్తే తనకే అది జారీ చేసినట్లు కథలు అల్లారని అనిత తెలిపారు.

# వైసీపీ అసత్య ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.! -సీఎం చంద్రబాబు

**-వైఎస్సార్?సీపీ వేగంగా వ్యాప్తి చేయాలనుకుంటున్న అసత్యాలను సమర్థంగా తిప్పికొట్టాలని సీఎం చంద్రబాబు నేతలకు దిశానిర్ధేశం చేశారు.**

**-వాస్తవాలను ప్రజల ముందు ఉంచే విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గొద్దని తేల్చిచెప్పారు..**

ఆంధ్ర ప్రగతి మంగళగిరి సెప్టెంబర్ 28:
ఉమ్మడి కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు అభ్యర్థుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నేతలను సీఎం ఆదేశించారు.ఎన్టీఆర్ భవన్‌కు వచ్చిన ఆయనకు బాధితుల నుంచి వినతులు వెల్లువెత్తడంతో ఒకే రకమైన సమస్యల పరిష్కారానికి అవసరమైతే చట్టసవరణ కూడా పరిశీలించాలని పేషీ అధికారులకు సీఎం సూచించారు.ప్రభుత్వపరంగా ప్రజలకు వాస్తవాలు చెప్పేలోపు వైఎస్సార్?సీపీ నేతల ద్వారా జగన్ అబద్దాలు వ్యాప్తి చెందేలా కుట్రలు చేస్తున్నరని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. డిక్లరేషన్?పై సంతకం చేయటం ఇష్టం లేక తిరుమల పర్యటన రద్దు చేసుకున్న జగన్ ప్రభుత్వమేదో తనని అడ్డుకున్నట్లుగా చేసిన అసత్య ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టినట్లే భవిష్యత్తు పరిణామాల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్?లో అందుబాటులో




ఉన్న నేతలతో సీఎం సమావేశమయ్యారు.
అనంతపురం జిల్లాలో రాములవారి రథానికి నిప్పు పెట్టిన ఘటనపై పోలీసుల, అధికారులు తీరుపై సీఎం వద్ద పార్టీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. నిందితులు వైఎస్సార్?సీపీ నేతలు అంటూనే రాజకీయ ప్రమేయం లేదనే భిన్నాభిప్రాయాలు పోలీసులు వ్యక్తం చేయటాన్ని నేతలు చంద్రబాబు వద్ద ప్రస్తావించారు. పోలీసులు విచారణ పూర్తి చేయకుండా రాజకీయ ప్రమేయం లేదనడం సరికాదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. కొందరు పోలీసులు అత్యుత్సాహంతో ప్రకటనలు ఇవ్వకుండా చూడాలని నేతలు కోరారు. భవిష్యత్తు ఘటనలపై అప్రమత్తంగా ఉంటూ పొరపాట్లు దొర్లకుండా చూసుకుందామని నేతలతో సీఎం అన్నట్లు తెలుస్తుంది.

ప్రజల నుంచి సీఎంకి వస్తున్న వినతుల్ని అధ్యయనం చేసేందుకు సీఎం ముఖ్యకార్యదర్శి ఏవీ రాజమౌళి నేతృత్వంలోని బృందం ఎన్టీఆర్ భవన్?కు వచ్చింది. ప్రజల నుంచి సీఎంకు ఎలాంటి వినతులు వస్తున్నాయి, వాటి సత్వర పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి, తదితర అంశాలపై పరిశీలన జరిపారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేకి ఫిర్యాదు ఇవ్వకుండా నేరుగా సీఎం వద్దకే వస్తున్నారంటే సీఎంకు అందే ఫిర్యాదు సత్వరం పరిష్కారమవుతుందనే నమ్మకంతోనే కాబట్టి. ఆ దిశగా పరిష్కార చర్యలు ఉండాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. పార్టీ కార్యాలయంలో వచ్చే వినతుల్లో 40శాతం రాజకీయ అంశాలు, నామినేటడ్ పదవుల దరఖాస్తులు కాగా మిగిలిన 60శాతం ప్రజా సమస్యలే ఉంటున్నాయని సీఎం కార్యాలయం గుర్తించినట్లు తెలుస్తోంది. ఇందులో ఎక్కువగా రెవెన్యూ అంశాలే ఉన్నందున ఒకే తరహా సమస్య ఉంటే వాటి పరిష్కారానికి అవసరమైతే చట్ట సవరణకూడా చేసే అంశాన్ని పరిశీలించాలని సీఎం అధికారులకు సూచించినట్లు తెలుస్తోంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 29 సెప్టెంబర్ 2024

# మాకు పదవుల కంటే ప్రజలు ప్రజాసేవే ముఖ్యం

**-నాగిని రవి సింగారెడ్డి.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 28:** నంద్యాల పట్టణంలోని శిల్పా సేవా సమితి నందు 200 మంది మహిళలకు దాదాపు 30 లక్షల రూపాయలు రుణాలను నేడు బ్యాంక్ చైర్ పర్సన్ నాగిని రవి సింగారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు గెలిచినా ఓడిన శిల్పా సేవాసమితి కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా బ్యాంక్ చైర్ పర్సన్ నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ ముందుగా నంద్యాల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ నంద్యాల పట్టణంలోని 200 మంది మహిళలకు దాదాపు 30 లక్షల రూపాయలు అందజేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు అదేవిధంగా నంద్యాల నియోజకవర్గంలో గత 14 సంవత్సరాల నుండి శిల్పా మహిళా బ్యాంకును నిర్వహించడం జరుగుతుందని గెలిచినా ఓడిన రాజకీయాలకు కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల ఆశీస్సులు పొందుతున్నామని అలాగే నంద్యాల నియోజకవర్గంలో ఏ రాజకీయ నాయకుడు చేయని విధంగా శిల్పా కుటుంబం సంపాదించిన దానిలో కొంతవరకు నంద్యాల ప్రజల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు చాలామంది ఎలక్షన్లు ఉన్నప్పుడు మాత్రమే సేవా కార్యక్రమాలు నిర్వహించి అయిపోయిన వెంటనే వాటిని ఆపివేయడం జరుగుతుందన్నారు నంద్యాల ప్రజలకు శిల్పా సేవాసమితి ద్వారా సేవా కార్యక్రమాలు అందిస్తూనే ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం డైరెక్టర్ పూర్ణిమ మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ ,సహదేవుడు మహిళలు పాల్గొన్నారు.

# జోహార్ కాలేజీలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

**-భగత్ సింగ్ ఆశయాలను సాధిద్దాం.**

**ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 28: రెవెల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ నంద్యాల జిల్లా జోహార్ కళాశాల జోహార్ సంస్థల చైర్మన్ హుస్సేన్ గారు ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ సాధనలో విద్యార్థులు యువకులు ముందుకు సాగాలని దేశంలో జరుగును ప్రజా వ్యతిరేక నిర్ణయాలను జరుగుతున్న అరాచకాలను అరికట్టాలని మహిళల పట్ల జరుగుతున్న అత్యలపై రాష్ట్ర కేంద్రం ప్రభుత్వం దోషులపై కఠిన శిక్షించే చట్టాలను తీసుకురావాలని అంతేకాకుండా మనందరం భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు శ్రీకారం చుట్టాలని ఈ కార్యక్రమంలో నాయకులు విద్యార్థులు జోహార్ కళాశాల టీం పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం.




ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 28: మహానంది పుణ్య క్షేత్రంలో అక్టోబర్ 3వ తేదీ నుంచి తేదీన నిర్వహించే దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలకు రావాలని ఆలయ అధికారులు ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఆలయ ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో అధిరాజ్ సింగ్ రాణా,నంద్యాల మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, దాత లక్క బోయిన మార్కెట్ ప్రసాద్, అలాగే మరికొందరికి ఆలయ ఏఈఓ మధు, ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మ లు వారిని కలిసి శేష వస్త్రాలతో సత్కరించి, ఆహ్వాన పత్రిలను అందజేసి,దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానించారు.

# ఈ పంట నమోదు, ఈ కేవైసీ తనిఖీ.



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 28:మహానంది మండలం మసీదుపురం గ్రామంలో ఈ పంట నమోదు, ఈ కేవైసీ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా వ్యవసాయ టెక్నికల్ అధికారి ఆయుబ్ భాషా తనిఖీ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు, ఈ కేవైసీ వచ్చే సోమవారం లోపు పూర్తి అవుతుందని తెలిపారు. రైతులు ఆలస్యం చేయకుండా ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. చనిపోయిన రైతులు ఎవరైనా ఉంటే వారి చట్టపరమైన వారసుల పేరున పంట నమోదు కొరకు, ఈ పంట యాప్ లో అవకాశం ఇవ్వడం జరిగిందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ పంట లో ఎటువంటి పొరపాట్లు లేకుండా, ఉండటానికి పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామని,జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులకు, ఈ పంట సూపర్వైజరీ చెక్ యాప్ ఇవ్వడం జరిగిందన్నారు. యాప్ లో కొత్తగా ఎడిట్ ఆప్షన్ ఇవ్వడం జరిగిందని, ఏదైనా పొరపాట్లు జరిగి ఉంటే ఇప్పటికి కూడా మార్చుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఏదైనా తప్పుగా చేసిన రికార్డ్స్ ని రిజెక్ట్ చేసే అవకాశాన్ని కూడా, ఈ పంట యాప్ లో కల్పించడం జరిగిందన్నారు. ఆర్. ఓ .ఎఫ్ .ఆర్ భూములలో వేసిన పంటలను కూడా పంట నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి సంజీవరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు కృష్ణ కాంత్, రైతులు పాల్గొన్నారు.

# అత్యాచారానికి గురైన ఎస్సీ, ఎస్టీ బాధితులకు సత్వర న్యాయం అందించండి.

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల,సెప్టెంబర్ 28: షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ జాతులు, అణగారిన వర్గాల ప్రజలపై దాడులు, అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని సెంటనరీ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ ఏ పద్మజ, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, కమిటీ సభ్యులు చిటికెల సలోమి, ఎన్. రమేష్, జీవన్ రాజు, దిలీప్ రాజు, శ్రీనివాసులు, మమత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం అందించడంతోపాటు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని సూచించారు. కమిటీ సభ్యులు సూచించిన మేరకు అన్ని గ్రామాలలో స్మశాన వాటిక సమస్యల ఉందని గతంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి స్మశాన వాటికల సమస్యలు కొంతవరకు పరిష్కరించామని మరోమారు భూములను గుర్తించి ఏర్పాటు చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. నంద్యాల పట్టణంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కమిటీ సభ్యులతో చర్చించి త్వరితగతిన నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అన్ని మండలాలలో ప్రతినెలా చివరి తేదీ పౌర హక్కుల దినోత్సవం గా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఉన్న 146 సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)నిధులతో ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని కలెక్టర్ వివరించారు. డిస్ప్యూట్ లేదా లిటిగేషన్ ఉన్న వ్యవసాయ భూములను మాత్రమే రెడ్ మార్క్ ఉంచుతామని... కమిటీ సభ్యులు సూచించిన భూములను క్షేత్రస్థాయిలో విచారించి నివేదికలు తెప్పించుకొని నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. నియోజకవర్గాలలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు అయితే స్థలాల కేటాయింపుకు చర్యలు తీసుకుంటామన్నారు. నందికొట్కూరు, ఆత్మకూరు, ఉయ్యాలవాడ, ప్యాపిలీ మండలాలలో కుల ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో పెండింగ్ లో ఉన్న కేసులకు సంబంధించిన అంశాలను పోలీసు, రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 2023 డిసెంబర్ వరకు ఎఫ్ఐఆర్ నమోదైన 156 కేసులకు సంబంధించిన 278 మంది బాధితులకు 3.90 కోట్ల రూపాయల నష్ట పరిహారాన్ని అందించామన్నారు.

ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ అత్యాచార కేసులను దాదాపుగా క్లియర్ చేశామన్నారు. ఎన్నికల ప్రక్రియ ఉండడం వల్ల కొంతమేర ఆలస్యం జరిగిందని పెండింగ్లో ఉన్న కేసులు అన్నింటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.

సఫాయి కర్మచారుల సమస్యలను పరిష్కరిస్తాం

సఫాయి కర్మాచారులకు జీతభత్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. అలాగే కార్మికులకు గ్లౌజులు, మాస్కులు, అందజేయడంతో పాటు ఇతర రక్షణ బాధ్యతలు తీసుకుంటామన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా కార్మికులందరికీ 74 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా సరఫరా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, డిఎస్పీలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి వేంకటేశ్వరస్వామితో పెట్టుకున్నోడు ఎవడూ బాగుపడలేదు

**-తిరుమల వెంకన్న కొండపై జగన్ పాపాలే ఆయన మెడకు చుట్టుకున్నాయి.**
**-నాలుగు గోడల మధ్య బైబిల్ చదివే జగన్ తిరుమలను ఎలా గౌరవిస్తారు.**
**-సీఎం చంద్రబాబు చొరవతోనే టీటీడీలో జగన్ అక్రమాలు బయటపడ్డాయి.**
**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా సెప్టెంబర్ 28: ప్రపంచంలోని హిందువుల ఆరాధ్య దైవం తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి తో పట్టుకున్నోడు ఎవడూ బాగుపడలేదని, గత ఐదేళ్ళ వైసీపీ అధినేత జగన్ పాలనలో టీటీడీలో చేసిన ఘోర పాపాలే ఆయన మెడకు చుట్టుకున్నాయని, హిందువులే కాదు ముస్లింలు, ఇతర మతాల వారు కూడా తిరుపతి లడ్డును పవిత్రంగా భావించి తింటారని, నాలుగు గోడల మధ్య బైబిల్ చదివే జగన్ తిరుమలను ఎలా గౌరవిస్తారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నించారు. శనివారం నందికొట్కూరు నియోజకవర్గం పాత ముచ్చుమర్రి గ్రామంలో నూతన అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను జగన్ పాలనలో చిన్నాభిన్నం అయ్యాయని, ఏకంగా తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను దెబ్బతీసి హిందువుల మనోభావాలను గాయపరిచారని, ప్రపంచ హిందూ ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతిని జగన్ పాలనలో వ్యాపార కేంద్రంగా చేసి నిధులు, ఆభరణాలు దోపిడీ చేయబడ్డాయని, ఆలయ పవిత్రతను నాశనం చేసేందుకు పవిత్రమైన తిరుమల లడ్డులో కూడా కల్తీ చేసి పెద్ద తప్పు చేశారని బైరెడ్డి శబరి ఆరోపించారు. జగన్ పాలనలో అన్యమతస్థులు, నాస్తికులను టీటీడీ చైర్మన్లుగా చేసి ఆలయ ప్రతిష్ట మసకబారేలా చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్టియన్ సాంప్రదాయం ప్రకారం భూమన కరుణాకర్ రెడ్డి కూతురు వివాహం చేసి మళ్ళీ ఇటీవల తిరుమలలో ఎలా ప్రమాణం చేస్తారని ఆమె ప్రశ్నించారు. హిందువులతో పాటు అన్ని మతాలవారు, ముస్లింలు కూడా తిరుమల లడ్డును పవిత్రంగా భావించి తింటారని, హిందువుల దైవంగా భావించే గోమాత కొవ్వు, ముస్లింలు తీవ్రంగా వ్యతిరేకించే పంది కొవ్వు టీటీడీ లడ్డులో కల్తీ చేయడం మహా పాపం అన్నారు.

హిందువులుగా ఇతర మతాల ప్రార్థన స్థలాలకు వెళ్ళితే వారి అనుమతి, ఆచార వ్యవహారాల ప్రకారం దర్శనం చేసుకుంటామని, టీటీడీ ఆచార వ్యవహారాలు గౌరవించకుండా జగన్ తిరుమల వెళ్తామంటే హిందువుల మనోభావాలు దెబ్బ తీయడం కాదా అని ఎంపీ బైరెడ్డి శబరి నిలదీశారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడగానే గత జగన్ ఐదేళ్ళ పాలనలో టీటీడీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై దృష్టి సారించగా ఏకంగా పవిత్రమైన టీటీడీ లడ్డులోనే పంది, చేప, గోవుల కొవ్వులను నెయ్యి స్థానంలో కల్తీ చేశారని కేంద్ర ప్రభుత్వ అధీనంలోని ల్యాబ్ లలో బయటపడడం ఆందోళన కలిగించిందన్నారు. టీటీడీలో జగన్ గ్యాంగ్ ఆరాచకాలు సీఎం చంద్రబాబు సాక్ష్యంతో బయటపెడితే సమాధానం చెప్పకుండా మళ్ళీ నిందలు వేయడం, ఇతర కులాలను జగన్ రెచ్చగొట్టడం సరికాదన్నారు.

నేరం చేసిన వారు శిక్షించబడాలని, టీటీడీతో పాటు రాష్ట్రంలోని హిందూ ఆలయాలను పరిరక్షించి, ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా, ఆలయాల పవిత్రతను కాపాడాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విజ్ఞప్తి చేశారు.

# మహానంది ఆలయ దాతలకు దసరా పండుగ ఆహ్వానం.



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 28: అక్టోబర్ నెల మూడో తేదీ నుండి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహానంది క్షేత్రంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా దాతలకు ఏఈఓ మధు, ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, తదితరులు దాతలకు ఆహ్వాన పత్రికను శనివారం అందజేశారు. ఇందులో భాగంగానే నంద్యాలకు చెందిన మార్కెట్ ప్రసాద్ కుటుంబ సభ్యులకు వారి ఇంటి వద్ద ఆహ్వాన పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి మహానంది క్షేత్రంలో అమలవుతున్న నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి కావలసిన కూరగాయలను మార్కెట్ ప్రసాద్ ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. దీనితో పాటు ప్రతి ఏడాది మహానంది క్షేత్రంలో జరిగే దసరా మరియు కార్తీకమాసం, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కూడా ప్రధాన దాతగా మార్కెట్ ప్రసాద్ దంపతులు ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తున్నారని తెలియజేశారు.

# నాలుగు లేబర్ కోడ్ కై కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలి

**-సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీజిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్**



**ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 28:** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై, కార్మిక హక్కులు కాపాడుటకై, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ మండల నాయకుడు చంద్రుడు కోరారు అనంతరం పై నాయకులు మాట్లాడుతూ కార్మిక కోడ్ల ను తక్షణమే ఉపసంహరించు కోవాలని, కనీసవేతనం 26 వేలరూపాయలు ప్రకటించాల ని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు కరోనా సమయంలో ప్రజాస్వామ్యబద్ధంగా పార్లమెంటులో చర్చ పెట్టకుండానే కేంద్రంలోని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో తనకున్న మంద బలంతో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకున్నారని ఆరోపించారు. ఈ లేబర్ కోడ్ లు కార్మిక హక్కులను కాలరాసి, కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను కారు చౌకగా దోచిపెట్టడానికే కేంద్ర ప్రభుత్వం తెచ్చింది అన్నారు. కార్మిక హక్కులను కాలరాసే ఈ కోడ్లను వ్యతిరేకించి, తిప్పి కొట్టవలసిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ దేశ సంపదను మొత్తం కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకుందన్నారు. దానిలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు, కార్మికులు ఐక్యంగా పోరాడాలన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# భగత్ సింగ్ ఆశయ సాధన కోసం విద్యార్థులు కృషి చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 28: భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నంద్యాలలోన స్థానిక సిపిఐ కార్యాలయం నందు భగత్ సింగ్ చిత్రపటానికి నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాలర్పించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సురేష్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు ధనుంజయ్, నాగరాముడు మాట్లాడుతూ ఆ.. యోధుడి పేరు వింటేనే రోమాలు నిక్కబొడుస్తాయని,బ్రిటీష్ అధికారులు సైతం తమకు తెలియకుండానే శాల్యూట్ చేస్తారు. పన్నెండేళ్లకే ఆ వీరుడు భారతజాతి విముక్తి కోసం కంకణం కట్టాడు. పద్నాలుగేళ్లకే భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అడుగుపెట్టాడు.ఇరవైమూడేళ్లకే తన ప్రాణం బలిదానం చేసి యువతరంలో జ్వాలను రగిల్చాడు అన్నారు.

ధైర్యానికి ప్రతీక. దేశభక్తికి ప్రతిరూపం. భగత్ సింగ్... ధీరత్వానికి మారుపేరు. నవతరానికి ఒక స్ఫూర్తి. భయమెరుగని భారతీయుడు భగత్‌సింగ్. అంతులేని ధైర్యానికి కొలమానం. ఉరితాడుతో ఉయ్యాలలూగిన భారత తేజం. ఆ విప్లవవీరుడి




పేరు లేకుండా భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రే లేదు.1907 సెప్టెంబర్ 28న జననం,1907 సెప్టెంబర్ 28న నేటి పాకిస్తాన్‌లోని లాయల్‌పూర్ జిల్లా బంగాలో కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు భగత్‌సింగ్ జన్మించారు.చిన్ననాటి నుంచే నరనరాల్లో దేశభక్తిని ఇనుమడింపచేసుకున్నాడు భగత్ సింగ్.అందుకే దశాబ్దాలు గడిచినా ఆ విప్లవవీరుడి త్యాగం ఇంకా సజీవంగానే ఉంది. దేశవిదేశాల్లో ఎన్నో పోరాటాలకు ఆజ్యం పోసింది. కోట్లాదిమందిలో తెగువ నింపింది.

### ఉరకలేస్తున్న యవ్వనం దేశానికి అంకితం

ఉరకలేస్తున్న యవ్వనాన్ని దేశానికి అంకితం చేశాడు. పరవళ్లు తొక్కే పౌరుషాన్ని స్వాతంత్ర్యం సాధించుకునేందుకు పణంగా పెట్టాడు. 12 ఏళ్ల వయసులోనే జలియన్ వాలాబాగ్ దారుణాలను చూసి భగత్ రగిలిపోయాడు. సామ్రాజ్యవాద బ్రిటీష్ పాలకులపై కసి పెంచుకున్నాడు. 14 ఏళ్ల ప్రాయంలోనే మహాత్ముడి పిలుపుతో సహాయ నిరాకరణ ఉద్యమంలోకి దూకాడు. గాంధీ అకస్మాత్తుగా సహాయనిరాకరణ ఉద్యమాన్ని నిలిపేయడం భగత్‌సింగ్‌కు నచ్చలేదు. అందుకే తన పంథాలోనే పోరాటం చేయాలని నిర్ణయించుకున్నాడు. తనకు నచ్చే వేదికలను వెదుక్కున్నాడు. 1926లో నవజవాన్ భారత్ సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేశాడు. ఆ తర్వాత హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి స్వాతంత్య పోరాటాన్ని కొనసాగించాడు.

### సైమన్ కమిషన్..పోలీసుల దాడి.. లాలాలజపతిరాయ్ మృతి

1928లో సైమన్ కమిషన్ వచ్చినప్పుడు పోలీసుల దాడిలో... లాలాలజపతిరాయ్ చనిపోవటంతో భగత్‌సింగ్ నెత్తురు ఉడికిపోయింది. సహచరులతో కలిసి జాతీయ అసెంబ్లీలో బాంబులు వేయాలన్న ప్లాన్ వేశారు. విజిటర్స్ గ్యాలరీ నుండి బాంబులు వేసి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ కరపత్రాలు వెదజల్లారు.

1931 మార్చి 23న లాహోర్‌లో ఉరి బ్రిటీష్ హై కమిషనర్ సాండర్స్ ను కాల్చి చంపాడనే అభియోగం కింద భగత్‌సింగ్‌తో పాటు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను 1931 మార్చి 23న లాహోర్‌లో ఉరి తీశారు.అనంతరం అత్యంత పాశవికంగా భగత్‌సింగ్ మృతదేహాన్ని తెగ నరికి దహనం చేశారు. కానీ భగత్‌సింగ్ ఎవరిని చంపలేదని సాక్షాత్తు పాకిస్థాన్ పోలీస్ శాఖ లాహోర్ న్యాయస్థానానికి తెలిపింది. దీన్ని బట్టి చూస్తే పోరాటయోధుడిని కావాలనే బ్రిటిష్ ప్రభుత్వం హత్య చేసిందని తెలుస్తోంది. ఉరిని తప్పించుకునే అవకాశం ఉన్నా... తన ఉరి దేశ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని పెంచుతుందని చావును ఆహ్వానించాడు.

### పోరాట యోధుడు భగత్‌సింగ్

చరిత్ర వీరుల్ని, విప్లవ ధీరుల్ని పుట్టిస్తుంది. అలాంటి పోరాట యోధుడే భగత్‌సింగ్. భరతమాత సంకెళ్లను తెంచేందుకు, ఉరితాడునే పూలమాలగా మెడలో వేసుకున్న ధైర్యశాలి. త్యాగం, ఆదర్శానికి భగత్‌సింగ్ నిదర్శనం. అదే నేటి వెలుగు దారి అని వారన్నారు.కావున నేటి విద్యార్థి, యువజన లోకం భగత్ సింగ్ ఆశయ సాధనకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ నాయకులు డి. శ్రీనివాసులు, మాజీ నాయకులు భాస్కర్, నాయకులు తరుణ్, సిద్దు, నాయకులు చందు, లోకేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి.

ఆంధ్ర ప్రగతి ఆత్మకూర్ సెప్టెంబర్ 28: పట్టణ ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా వున్న డంపింగ్ యార్డ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి రామ్ నాయక్, ఏ సురేంద్ర, ఎన్ స్వాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తీవ్ర సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు, తగిన చొరవ చూపించి ప్రజలు అనారోగ్యం గురి కాకుండా చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. పట్టణంలో 24 వార్డులు దాదాపు 65 వేల నుంచి 68వేల మంది జనాభా పట్టణంలో నివసిస్తున్నారు. డంపింగ్ యార్డ్ సమస్య వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు




అని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే పట్టణంలో కురుస్తున్న వర్షాల వల్ల రోడ్లపై పేరుకుపోయిన చెత్త మురికి దుర్వాసన వస్తుండడంతో ప్రజలు రోడ్లపై నడవాలంటే పలు ఇబ్బందులకు గురవుతున్నారు. అనేక సందర్భాల్లో పట్టణ ప్రజలు హాస్పిటల్ కు వెళ్లి చికిత్స చేయించుకోవడానికి పేషంట్ పోయిన వాళ్ళు కూడా విష జ్వరాలు అంటురోగాల భారిన పడుతున్నటువంటి పరిస్థితి నెలకొంది అన్నారు. తమ కుటుంబ పోషణకు పలు ఇబ్బందులకు గురవుతున్నారు.అని పేర్కొన్నారు. ప్రతి సందర్భంలోనూ ఆందోళన చేసే తరుణంలో అధికారులు రావడం హామీలు ఇవ్వడం తప్ప ఈ సమస్యపై శాశ్వత పరిష్కారం చేయడం లేదు అని ఆరోపించారు. డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే కాలంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు అన్నారు.



# రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్ల ఏర్పాటు

**-రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్ సవిత**

(విజయవాడ) ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 28: చేనేతలకు ఆర్థిక భరోసా కల్పించేలా రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిబిషన్లు, హ్యాండ్లూమ్ బజార్లను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్ సవిత తెలిపారు. విజయవాడ నగరంలోని పీవీపీ స్క్వేర్ మాల్ లో ఏర్పాటుచేసిన హాండ్ల్యూమ్ బజార్ ను శనివారం ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేత కార్మికులకు, పరిశ్రమ అభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ప్రస్తుత మార్పులకనుగుణంగా, ట్రెండ్ కు తగ్గట్లుగా చేనేత దుస్తుల తయారీలో డిజైన్లను క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో నూతన డిజైన్లు రూపొందిస్తున్నామన్నారు. ఈ డిజైన్లను చేనేత వస్త్రాల తయారీలో వినియోగించేలా నేతన్నలకు శిక్షణిస్తున్నామన్నారు. చేనేత వస్త్రాల తయారీలో నేచురల్ కలర్స్ వినియోగంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేవలం డిజైన్లు రూపొందించడమే కాకుండా నేతన్నలు తయారు చేసే వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కూడా చంద్రబాబు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అంతిమంగా చేనేతలకు మేలు చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు ప్రధాన లక్ష్యమన్నారు. అంతకుముందు మంత్రి సవిత హ్యాండ్లూమ్ బజార్లను ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి ఎక్కడి నుంచి వచ్చారు, అమ్మకాలు సాగుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏపీతో పాటు బెంగుళూరు, చెన్నై, బికనీర్ సహా పలు రాష్ట్రాలకు చెందిన చేనేత కార్మికులు స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడి క్రాఫ్ట్ స్టాల్ వద్ద ఆభరణాలను పరిశీలించారు. ఏ మెటీరియల్ తో తయారు చేశారో అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రోత్సహించడంలో భాగంగా ఓ స్టాల్ వద్ద చేనేత చీరను మంత్రి సవిత కొనుగోలు చేశారు. చేనేత, జౌళిశాఖ కమిషనర్ రేఖారాణి కూడా చీరలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ప్రతినిధులు రంజన, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పర్యాటక రంగానికి పూర్వ వైభవం తీసుకొస్తాం.!

**-బీచ్ టూరిజం అభివృద్ధి చేసి బీచ్ ఫెస్టివల్ లు ఏర్పాటు చేస్తాం.**

**-ప్రకాశం బ్యారేజీ వద్ద సీ ప్లేన్ ఏర్పాటు.. ఇక్కడి నుండే శ్రీశైలం తదితర ప్రాంతాలకు.**

**-పర్యాటక రంగంలో 20 శాతం ఉద్యోగాలు కల్పించే దిశగా అడుగులు.**

**-సీఎం నారా చంద్రబాబు నాయుడు**

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 28: పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా కల్పించి అనేక రాయితీలు అందిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.. తుమ్మల పల్లి కళా క్షేత్రంలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఔత్సాహికులను చూస్తుంటే మళ్లీ ఈ రాష్ట్రంలో టూరిజంను బ్రతికిస్తామన్న నమ్మకం వస్తుందన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. టూరిజం కేవలం ఒక ప్రాంతాన్ని చూడటమే కాదు.. అది ఒక అన్వేషణ, ఒక మనశ్శాంతి ఒక ఉత్తేజం, ఒక అనుభవం అని అన్నారు. దైనందిన జీవితంలో మనిషి వత్తిడికి గురవుతున్నాడని, అందుకు పర్యాటక ప్రాంతాలకు వెళుతున్నాడన్నారు. ఇందుకోసం భారతీయులు లక్షల కోట్లు ఖర్చు పెట్టి విదేశాలకు వెళుతున్నారని, ఆయా దేశాలకు ఆదాయం తరలి పోతుందన్నారు. అదే మన దేశంలో పర్యాటక రంగానికి అనువైన పరిస్థితులు కల్పిస్తే ఆ ఆదాయం మనకే వస్తుందన్నారు. ఇంత వరకు సోషలిజం, కమ్యూనిజం తదితర వాటి గురించి మాట్లాడుకున్నాం, ప్రస్తుతం మనందరం టూరిజం గురించే మాట్లుకుంటామన్నారు. టూరిజం ద్వారా హెూటళ్లు, ట్రావెల్స్ తదితర రంగాల్లో ఇతోధికంగా ఉపాధి కలుగుతుందని, వ్యవసాయం తరువాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే రంగంగా టూరిజం నిలుస్తుందన్నారు.

దేశంలో టూరిజం వల్ల జీడీపీలో 6.5 శాతం ఆదాయం వస్తుంటే, మన రాష్ట్రంలో 7.1 శాతం టూరిజం వలన ఆదాయం లభిస్తుందన్నారు.

ఒకప్పుడు టూరిజం బాగుండేది కాని ఐదేళ్లుగా కుంటుపడిందని, మరలా రాష్ట్రంలో పర్యాటక రంగానికి పూర్వ వైభవం తీసుకు వస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి ఏడాదికి 24 కోట్ల మంది మన రాష్ట్రానికి వస్తుంటే, విదేశీయులు 1.7 లక్షల




మంది మాత్రమే వస్తున్నారన్నారు. 2014-2019 లో 20.6 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్ (సీఏజీఆర్) ఉండగా గత ఐదేళ్లలో 3.3 శాతానికి పడిపోయిందన్నారు. అతిథి దేవోభవ అనేది మన తెలుగు వారి నానుడి అని టూరిజానికి ఆ సూక్తి చాలా అవసరమన్నారు. టూరిజంపై మార్కెటింగ్ కూడా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టూరిజంకు అనుకూలమైన విషయాలను అందంగా చెప్పగలగాలన్నారు. మన రాష్ట్రంలో అపార తీర ప్రాంతం, అపార సహజ వనరులు, నదులు, చరిత్ర, సంస్కృతి, ప్రాచీన ఆలయాలు, బౌద్ధ ఆరామాలు, 13 వన్య ప్రాణ అభయారణ్యాలు, మూడు జాతీయ పార్క్ లు ఇలా ఎన్నో విధాలుగా పర్యాటకులను ఆకర్షించే ప్రాంతాలు ఉన్నాయన్నారు.

హస్త కళలకు కొండపల్లి, కళంకారీ, లేపాక్షి తదితర సుసంపన్నమైన కళలకు మన రాష్ట్రం నిలయమన్నారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి మన రాష్ట్రంలో కొలువై ఉండటం మన అదృష్టమన్నారు. హిందూవులు జీవితంలో ఒక్కసారైనా తిరుపతికి వచ్చి దర్శనం చేసుకోవాలని కోరుకుంటారన్నారు. కాని ఇటీవల లడ్డూ విషయంలో కాంట్రావర్సీ అయిందని, ప్రతి మతంలో ఒక సాంప్రదాయం, పద్ధతులు ఉంటాయని, వాటిని మనందరం గౌరవించాలన్నారు. దర్శనానికి డిక్లరేషన్ ఇవ్వకుండా పోవడం కూడా తప్పే అన్నారు. లడ్డు తయారీలో యానిమల్ ఫ్యాట్ ఉందని కూడా ల్యాబ్ లు తేల్చాయని, శ్రీ వేంకటేశ్వర స్వామి పవిత్రత ను కాపాడటానికి నేను బాధ్యత తీసుకుంటానని హామీ ఇస్తున్నానన్నారు.. శ్రీశైలం మల్లన, విజయవాడ కనకదుర్గమ్మ, సింహాచలం అప్పన్న, అన్నవరం, అరసవెల్లి సూర్యదేవాలయం లాంటి ఎన్నో పుణ్యక్షేత్రాలు మన రాష్ట్రంలోఉన్నాయన్నారు. పుట్టపర్తి సత్యసాయిబాబా వద్దకు నాలుగు రోజులు ఉందామని వెళ్లి టూరిస్టులు ఆరు నెలలు వరకు ఉండి మానసిక ప్రశాంతత పొందేవారన్నారు. ఇటీవల విజయవాడకు వరద ముంపు వస్తే నేను పది రోజులు ఇక్కడే ఉండి బురదలో సైతం దిగి బాధితులకు సాయం అందించానన్నారు. నాతో పాటు నాయకులు, అధికారులు, మంత్రులు కూడా సాధారణ పరిస్థితులు నెలకొల్పడానికి తీవ్రంగా కష్టపడ్డారన్నారు. ప్రజలు సైతం తమ వంతు సహకారం అందించారన్నారు. మనస్సున్న ఎంతో మానవాతా మూర్తులు విరాళాల రూపంలో బాధితులను ఆదుకోవడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రపంచ స్థాయి పర్యాటకాన్ని ఆకర్షించే టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, అడ్వంచర్ టూరిజం, వెల్ నెస్ టూరిజం, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ టూరిజం ఇలా అనేక విభిన్నరకాల టూరిజం ఎట్రాక్షన్ లపై దృష్టి సారించనున్నామన్నారు. అందమైన ప్రాంతాలైన అరకు, లంబసింగి, పాపికొండలు, దిండి, మారేడుమిల్లి, బొర్రా గుహలు, కంభాల కొండ, కోనసీమ లాంటి అందాలు మన రాష్ట్రంలో పెట్టుకుని మనం సరిగా మార్కెటింగ్ చేయగలిగితే టూరిజం ఖచ్చితంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే బీచ్ టూరిజం అభివృద్ధి చేసి బీచ్ ఫెస్టివల్ లు ఏర్పాటు చేసుకుంటే రాష్ట్రానికి మంచి ఆదాయం వస్తుందన్నారు. అలాగే వాటర్ స్పోర్ట్స్, సీ ప్లేన్ లు కూడా ఏర్పాటు చేయనున్నామని, ప్రకాశం బ్యారేజీ వద్ద సీ ప్లేన్ దిగుతుందని, ఇక్కడి నుండే శ్రీశైలం తదితర ప్రాంతాలకు ట్రిప్ లు ఉంటాయన్నారు. సూర్యలంక, కాకినాడ, మచిలీపట్నం తదితర బీచ్ లలో బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ కోసం కృషి చేస్తున్నామన్నారు. హార్స్ లీ హిల్స్, లేపాక్షి, గండికోట తదితర పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేయనున్నామన్నారు.

2014-19 మధ్య చేసుకున్న ఎంవోయూ లన్నీ నిలిచిపోయాయని, ఔత్సాహికులందరూ పారిపోతే, మళ్లీ ఈ ప్రభుత్వంలో ఇప్పుడు పిలిచామని, 40 మంది ఔత్సాహికులు ముందుకు వచ్చారన్నారు. పర్యాటక రంగానికి 2014-19 లో రూ. 2 వేల కోట్లు ఖర్చుపెడితే గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ. 167 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందన్నారు. రాష్ట్రంలో ఐకానిక్ గా గుర్తించిన ఐదు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. టూరిజానికి ఇండస్ట్రీ స్టేటస్ ఇస్తున్నామని సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అంతేకాకుండా నెల రోజుల్లో దీనికి సంబంధించి విధివిధానాలు పూర్తి చేస్తామన్నారు. ఇండస్ట్రీలకు ఇచ్చే బెనిఫిట్స్ అన్నీ టూరిజానికి కూడా కల్పిస్తామన్నారు. రాత్రి 12 గంటల వరకు హెూటళ్లు నిర్వహించుకునేలా ఆదేశాలు ఇస్తున్నామన్నారు.

# ఏపీలో అక్టోబరు 3 నుంచే దసరా సెలవులు



అమరావతి ఆంధ్ర ప్రగతిసెప్టెంబర్ 28: ఏపీలో దసరా సెలవులకు సంబంధించి ప్రభుత్వం విద్యార్థులకు తియ్యని కబురు చెప్పింది. రాష్ట్రంలో పాఠశాలలకు అక్టోబరు 3 నుంచే సెలవులు ప్రారంభమవుతాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. వాస్తవానికి రాష్ట్రంలో అక్టోబరు 4 నుంచి 13 వరకు సెలవులు ఇవ్వాలని ముందు నిర్ణయించారు. అయితే, తెలంగాణలో అక్టోబరు 3 నుంచే ఇస్తున్నారన్న విషయాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. వారి విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించిన లోకేశ్... అక్టోబరు 3 నుంచే దసరా సెలవుల ప్రతిపాదనకు పచ్చజెండా ఊపారు. తద్వారా ఏపీలో విద్యార్థులకు 12 రోజులు సెలవులు లభించనున్నాయి. అక్టోబరు 2న గాంధీ జయంతి కాగా... ఆ రోజుతో కూడా కలుపుకుంటే అక్టోబరు 13 వరకు మొత్తం 12 రోజులు సెలవులు వస్తాయి. విద్యాశాఖపై సమీక్ష సందర్భంగా మంత్రి నారా లోకేశ్ దసరా సెలవులపై నిర్ణయం తీసుకున్నారు.